నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం
19 డిసెంబర్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు



# భూ సమస్యలను తక్షణమే పరిష్కరించండి

- భూ సమస్యలను తక్షణమే పరిష్కరించండి
- రెవెన్యూ అధికారులను ఆదేశించిన కలెక్టర్
- మన్నవలో రెవెన్యూ సదస్సు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజలు తమ రెవెన్యూకి సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తెలిపారు. బుధవారం పొన్నూరు మండలం మన్నవ గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో జరిగిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని రెవెన్యూ రికార్డులు , 1 బి రిజిస్టర్ తో సరిపోల్చి చూసి వారి దరఖాస్తులపై రిమార్కులు నమోదు చేసి వాటిని ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత కాల వ్యవధి లోపు వాటిని పరిష్కరించడం జరుగుతుందని పిటీషన్ దారులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ ఈ నెల 6 వ తేది నుండి జనవరి 8 వ తేది వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ అధికారులు అందరు పూర్తి స్థాయిలో అందుబాటులో వుండి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి ఈ రెవెన్యూ సదస్సుల్లో ముఖ్యంగా రీ సర్వే , అడంగల్ లో మార్పులు చేర్పులు , సర్వే నెంబర్లు సరి చేయడం, ఆర్ ఎస్ ఆర్ రికార్డులు , భూమి కొనుగోలు విక్రయాల మిగతా 3వ పేజీలో

## రైతు సమస్యపై స్పందించిన
# పవన్ కుమార్



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో ద్రోణాదుల మల్లికార్జున అనే రైతు తన పొలానికి ఆర్ అండ్ బి రోడ్డుకి మధ్యలో ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు ని కొంతమంది ఆక్రమించి అక్రమ కట్టడాలు కట్టి రైతుని తన పొలంలోనికి వెళ్ళనివ్వకుండా అడ్డుకున్న విషయంపై రైతు మండల ఎమ్మార్వో ని ఆర్ అండ్ బి వాళ్ళని కలవగా ఎమ్మార్వో ఉత్తర్వులు మేరకు ఆర్ అండ్ బి అండ్ రెవెన్యూ మండల సర్వేయర్ వెల్లటూరు వచ్చి మంగళవారం రోజు సర్వే చేయగా సర్వేలో వాళ్ళు ఆక్రమించి కట్టిన అక్రమ కట్టడాలు మొత్తం ఆర్ అండ్ బి లో అక్రమంగా కట్టి ఉన్నాయని సర్వేయర్ తేల్చారు ఊరిలో పెద్ద మనుషుల్ని ప్రశ్నించగా ఊరిలో పెద్దమనుషులు ఈ అక్రమ కట్టడాల తోటి తమ ఊరిలో ట్రాఫిక్ అంతరాయం గా ఉందని ఈ అక్రమ కట్టడాలు రోడ్లమీదకి కట్టడం వల్ల వచ్చే పోయే బస్సులకు బండి మీద వచ్చే వాళ్లకు ఇబ్బందిగా ఉండటమే కాకుండా ఈ అనేక రకాలుగా ట్రాఫిక్ బాధపడుతున్నామని ప్రజలు స్పష్టం చేశారు ఇప్పటికైనా దయవుంచి ఈ అక్రమ కట్టడాలను ఆర్ అండ్ బి వాళ్ళు రెవిన్యూ వాళ్ల మిగతా 3వ పేజీలో

## సహకార సంఘాల్లో మొండి బకాయిలు
# 80 శాతానికి తగ్గించండి

- రూ.50 కోట్లకు చెందిన మొండి బకాయిలు
- పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశం



**నరసరావు పేట, మేజర్ న్యూస్**

మార్చి 2025 నాటికి జిల్లాలోని సహకార సంఘాల మొండి బకాయిలను 80 శాతం తగ్గించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలోని సహకార సంఘాల మొండి బకాయిలు రూ.50 కోట్లకు మించి ఉన్నాయని, బకాయిలను తగ్గించడం ద్వారానే సంఘాలు బలోపేతం అవుతాయన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నాల్గవ జిల్లా సహకార సంఘాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సహకార సంఘాల అభివృద్ధి పంచవర్ష ప్రణాళికకు ఆమోదం తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి లక్ష్యాలను నిర్దేశించారు. జిల్లాలో సరైన రహదారి లేని 23 సహకార సంఘాల గోడౌన్లకు ద్వామా సహాయంతో రోడ్డు నిర్మించాలన్నారు. నాదెండ్ల మండలంలోని జన్ ఔషధి కేంద్రానికి అదనంగా 4 జన్ ఔషధి కేంద్రాలను ప్రారంభించాలన్నారు. మార్చి నాటికి సహకార సంఘాల నేతృత్వంలో 2 నూతన పెట్రోల్ స్టేషన్లు ప్రారంభించి, 2025-26 ఆర్థిక సంవత్సరంలో మరో 5 పెట్రోల్ స్టేషన్లు, 5 గ్యాస్ స్టేషన్లు నిర్మించాలన్నారు. కోల్డ్ స్టోరేజీలు, ఎరువుల షాపులు, షాపింగ్ కాంప్లెక్స్ లు, సూపర్ మార్కెట్ల సంఖ్యను పెంచాలన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కారుమంచి, బొగ్గారం, ముప్పాళ్ల, శావల్యాపురం, అమరావతి, అత్తలూరు గ్రామాల్లో పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా 300 యూనిట్ల లోపు విద్యుత్ వాడే సహకార సంఘాల సభ్యులకు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు రుణం, సబ్సిడీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, జిల్లా సహకార అధికారి వెంకట రమణ, నాబార్డు డీడీఎం శరత్, జిల్లా వ్యవసాయ అధికారి మురళి, పశు సంవర్ధక శాఖ అధికారి కాంతారావు, మత్స్య అధికారి సంజీవ రావు, పంచాయతీ రాజ్ ఏఓ జయకృష్ణ, సహకార బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగే దొంగ అని అరిచినట్టుగా ఉంది జగన్ తీరు

## మండిపడ్డ ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జగన్‌రెడ్డికి తనకు అలవాటైన బొంకు రాతలతో పబ్బం గడుపోవడానికి అలవాటుపడిపోయాడు. “దొంగే దొంగ అని అరిచినట్టు” తన దొంగ సాక్షి పత్రిక ద్వారా ఎదుటి వారిపై నిత్యం ఆరోపణలు చేస్తూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు... ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ కోరారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయడం, ప్రతిపక్షాలను అణగదొక్కడం, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూల్చడానికి మాత్రమే అధికారాన్ని ఉపయోగించాడని, తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేశాడని మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... “అధికారంలో ఉన్న, లేకున్నా రాష్ట్రాభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి నిర్విరామంగా కృషి చేస్తున్న నిర్మాణాత్మక నేత, దేశం గర్వించదగ్గ విజనరీ లీడర్, నారా చంద్రబాబునాయుడునిపై కడుపుమంటతో రగిలిపోతూ పిచ్చిపిచ్చి ఆరోపణలు చేస్తూ తన సొంత పత్రికలో అవాస్తవాలు ప్రచురించడం దుర్మార్గం. ఎన్నో ప్రజాప్రయోజన కార్యక్రమాలతో ప్రజలకు అనేక సేవలు అందించిన చంద్రబాబుపై తండ్రీకొడుకులు చేసిన ఎన్నో కుట్రలు, కుతంత్రాలు, అవినీతి ఆరోపణలు ఏదీ కోర్టుల్లో నిలవలేదు. ప్రతిపక్షాలు ప్రదర్శించిన ప్రతి మిగతా 3వ పేజీలో

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆకృతుల ప్రదర్శన అద్భుతం : మంత్రి నాదెండ్ల



**తెనాలి, మేజర్ న్యూస్ :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆకృతులు జీవం ఉట్టిపడే నైపుణ్యత ప్రదర్శిస్తూ, వన్నె తెచ్చేలా తీర్చిదిద్దుతున్న కాటూరి శిల్పకారులు అభినందనీయమని రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్ కాటూరి శిల్పులను ప్రశంశించారు. మండలంలోని సోమసుందరపాలెం, ఆటోనగర్ సమీపంలోని, కాటూరి ఆర్ట్ గ్యాలరీ నందు ఏర్పాటుచేసిన అంబేద్కర్ ఆకృతుల ప్రదర్శనను బుధవారంరాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. కాటూరి ఆర్టు గ్యాలరీ, వివిధ రకాల సైజులలో, వివిధ ఆకృతులలో 50కి పైగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాలను మంత్రి మనోహర్ సునిశితంగా పరిశీలించి, శిల్పకళాకారులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ కాటూరి ఆర్ట్ గ్యాలరీలో అంబేద్కర్ కు సంబంధించిన విగ్రహాలతో అద్భుతమైన ప్రదర్శన ఏర్పాటు చేయడం, గొప్పవిషయమని అన్నారు. విభిన్న అంబేద్కర్ విగ్రహాల రూపకల్పనలో, కాటూరి వారి శైలి ద్వారా ఈ ప్రాంతానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెస్తున్నారని, భారతదేశ శిల్పుల ప్రతిభ అనే పుస్తకంలో, కాటూరి శిల్పులకు ప్రత్యేకత ఉంటుందన్నారు కాటూరి ఆర్ట్ గ్యాలరిలో, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ప్రదర్శన ఏర్పాటు చేసే ఆలోచన చేయటం ముదాహమన్నారు. ప్రపంచ%శీ%లోని అన్ని రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత దేశ ప్రజలకు గొప్ప రాజ్యాంగం అందించిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు.ఆర్ట్ గ్యాలరీ నిర్వాహకులు కాటూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, 6 అంగుళాల నుండి 30 అడుగుల ఎత్తు వరకు తాము విగ్రహాలు తయారు చేయడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాల తయారీ చేయడమే కాక, విదేశాలలో కూడా తాము రూపొందించిన అంబేద్కర్ భారీ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెనాలిలో నిర్వహిస్తున్న, అంబేత్కర్ వివిధ ఆకృతుల ఆర్ట్ గ్యాలరీ ఇంత వరకు ఎక్కడ ఏర్పాటు చేయలేదని, చెబుతూ,గిన్నీస్ రికార్డు ప్రతినిధులు కూడా,గ్యాలరీ పరిశీలనకు రానున్నారని, అవార్డుకు అవకాశం ఉంటుందనే ఆశాభావాన్ని శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డివిస్పీ బి. జనార్ధనరావు. ఒఎస్ డి. ఏసురత్నం, శిల్పులు కాటూరి రవిచంద్ర, శ్రీహర్ష, సూర్య శిల్పశాల సిబ్బంది పాల్గొన్నారు.

### సుస్థిరాభివృద్ధి లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : ఎంపీడీవో శ్రీనివాసరావు




**మాచవరం , మేజర్ న్యూస్ :** సుస్థిరాభివృద్ధి లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు. గురువారం మాచవరం ఎంపీడీవో కార్యాలయంలో సుస్థిరాభివృద్ధిపై శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ 2025 బి2026 సంవత్సరానికి గాను గ్రామాల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ప్రత్యేక ప్రణాళిక తయారు చేస్తామన్నారు ఈ శిక్షణ తరగతులు 18వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగుతాయన్నారు 18 ,19 తేదీల్లో మండలంలోని ఆకురాజు పల్లి, మల్లవోలు, మొర్జంపాడు 1, 2 పిల్లుట్ల , కొత్త గణేష్ పాడు, గ్రామాల వారికి నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ప్రసాద్ ,ఈఓపిఆర్డి వెంగళరావు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# త్రిముఖ వ్యూహాన్ని అనుసరించాలి

- అపారి ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కేఎస్ వరప్రసాద్
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

బంగ్లాదేశ్‌లో అమలుపరుస్తున్న త్రిముఖ వ్యూహాన్ని (నాణ్యత, భద్రత, ప్రపంచ మార్కెట్‌లో సులభ వాణిజ్యం) మనం కూడా అనుసరించాలని ఐకార్ %-% ఐఐఓఆర్ మాజీ డైరక్టర్, అపారి ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కేఎస్ వరప్రసాద్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్, అపారి ( ఆసియా%-%పసిఫిక్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ ఇనిస్టిట్యూట్స్) మరియు యూరోపియన్ ప్లాంట్ హెల్త్ రీసెర్చ్ అండ్ కోఆర్డినేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో " ప్లాంట్ హెల్త్ ఇన్ ఆసియా : రీసెర్చ్ ప్రయారిటీస్ అండ్ పార్ట్‌నర్‌షిప్స్" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన ఇంటర్నేషనల్ సదస్సును బుధవారం ఘనంగా ముగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐకార్ %-% ఐఐఓఆర్ మాజీ డైరక్టర్, అపారి ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కేఎస్ వరప్రసాద్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో ఎస్‌పీఎస్ ( శానిటరీ, ఫైటోశానిటరీ) అనేవి వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార ఉత్పత్తుల ఆరోగ్యభద్రతను కాపాడటానికి, పర్యావరణ పరిరక్షణకు రూపొందించబడ్డ నిబంధనలని తెలియజేసారు. ఈ విధానాలు అంతర్జాతీయ వాణిజ్యంతో సంబంధం కలిగి ఉంటాయన్నారు. అనేక దేశాలు తమ నిర్దిష్టమైన ఉత్పత్తులు, ప్రత్యేకించి వ్యవసాయ ఉత్పత్తులు, విదేశీ మార్కెట్లకు రవాణా చేసే ముందు ఆహార భద్రత, వ్యాధి నియంత్రణ, పర్యావరణ ఆపరేషన్లు తదితర అంశాల్లో నియంత్రణలు అమలు చేయడం అనివార్యంగా భావిస్తాయన్నారు. బంగ్లాదేశ్‌లో నాణ్యత, భద్రత, మరియు ప్రపంచ మార్కెట్లో సులభ వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు అమలు చేస్తోందన్నారు. సానిటరీ నియమాలు ఆహార భద్రతపైన, ఫైటోసానిటరీ నియమాలు మొక్కల ఆరోగ్యానికి సంబంధించి, వాటి ఉత్పత్తి, పర్యవేక్షణకు సంబంధించినవని తెలియజేసారు. ఈ విధానాలు దేశానికి ఎగుమతులు పెరిగించడమే కాకుండా, పంటల నాణ్యత పెంచడం, పర్యావరణాన్ని కాపాడటం, రైతుల ఆదాయాలను మెరుగుపరచడంలో సహాయపడతాయన్నారు. అయినప్పటికీ, వీటి అమలులో ఎదురయ్యే ఆర్థిక సవాళ్లను అధిగమించి, రైతులకు, సంబంధిత రంగాలకు మరింత శిక్షణ, మద్దతు అందించడం అత్యంత అవసరమన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ఇటలీలోని ఐఐపీపీసీ సెక్రటరియట్, ఎఫ్ఏవో ఇంప్లిమెంటేషన్ అండ్ ఫెసిలిటేషన్ లీడ్ డాక్టర్ సారా బ్రూనెల్ మాట్లాడుతూ మొక్కల ఆరోగ్యం అనేది వ్యవసాయం సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ, ఆహార భద్రతకు సంబంధించిన ఒక కీలక అంశమన్నారు. ప్రపంచవ్యాప్తంగా మొక్కల వ్యాధులు, కీటకాలు, ఇతర ఆపత్కాల సమస్యలు వ్యవసాయ రంగాన్ని కఠినంగా ప్రభావితం చేస్తూ ఉంటాయన్నారు. ఆసియాలో మొక్కల వ్యాధులు, కీటకాలు వర్తక మార్గాల్లో వేగంగా వ్యాపిస్తున్నాయనీ, అంతర్జాతీయ వాణిజ్యం పెరిగేకొద్దీ ఈ సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని తెలియజేసారు. ఆసియాలో ఉన్న పర్యావరణ మార్పులు, వేడి పెరగడం, మబ్బు, వర్షాలు వంటి క్లిష్ట పరిస్థితులు మొక్కల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన సౌత్ ఏసియా సీఏబీఐ ఇంటర్నేషనల్ రీజనల్ డైరక్టర్ డాక్టర్ వినోద్ పండిట్ మాట్లాడుతూ సీఏబీఐ ఆధ్వర్యంలో రైతులకు ఎస్‌పీఎస్ ప్రమాణాలపై శిక్షణా కార్యక్రమాలు, ఉత్పత్తి నాణ్యతను మెరుగుపరిచే టెక్నాలజీ పరిచయం, ప్రభుత్వం మరియు ప్రైవేట్ రంగాల భాగస్వామ్యంతో వ్యాపారాన్ని ప్రోత్సహించడం వంటి వాటిపై అవగాహన కల్పిస్తామన్నారు. ఎస్‌పీఎస్ ప్రమాణాలను అనుసరించడం కేవలం వ్యాపార ప్రోత్సాహానికి మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్య రక్షణకు కూడా కీలకంంగా ఉంటాయన్నారు. అనంతరం పల్నాడు, ప్రకాశం, క్రిష్ణ, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలకు చెందిన 145 మంది రైతులతో రైతునేస్తం చైర్మన్ డాక్టర్ వై.వెంకటేశ్వరరావు ప్యానెల్ డిస్కషన్ నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని వ్యవసాయంలో సుస్థిరత, మట్టి ఆరోగ్యం, మొక్కల ఆరోగ్యానికి ఇవ్వాల్సిన ప్రాముఖ్యత గురించి చర్చించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో కీలక మార్పులు..?



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో కీలక మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాఠశాల విద్యార్థులకు అందించే ఆహారాన్ని వారి స్థానిక ఆహార అలవాట్లకు అనుగుణంగా మార్పు చేసింది. ఇందుకోసం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకంలో కీలక మార్పులు చేసింది. అయా ప్రాంతాల్లో విద్యార్థుల ఆహార అలవాట్లు, అభిరుచులకు అనుగుణంగా వంటకాల మెనూ రూపొందించారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పోషకాహారాన్ని అందించే కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యాహ్న భోజనం అమలు తీరుపై సమగ్ర అధ్యాయనం తర్వాత విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా సమగ్ర మార్పులు చేశారు. సంక్రాంతి పండుగ సెలవుల తర్వాత కొత్త మెనూ అమల్లోకి రానుంది. ప్రతి మంగళవారం మాత్రం విద్యార్థులు తమకు నచ్చిన ఆహారాన్ని ఎంచుకునే అవకాశం కల్పించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి జిల్లాలను నాలుగు జోన్లుగా విభజించి మెనూ రూపొందించారు. జోన్ 1లో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉన్నాయి.

జోన్ 2లో తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు ఉన్నాయి.

జోన్ 3లో గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు ఉన్నాయి.

జోన్ 4లో చిత్తూరు,కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలు ఉన్నాయి.

సోమవారం జోన్ 1లో అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ జోన్ 2లో అన్నం, ఆకుకూరతో పప్పు, గుడ్డు ఫ్రై, చిక్కీ అందిస్తారు. జోన్ 3లో అన్నం, సాంబారు, గుడ్డు ఫ్రై, చిక్కీ ఇస్తారు. జోన్ 4లో అన్నంతో కూరగాయల కూర ఉడికించిన గుడ్డు, చిక్కీ ఇస్తారు.

మంగళవారం జోన్ 1లో అన్నంతో పాటు గుడ్డు కూర, పప్పు, రసం, రాగిజావ ఇస్తారు. జోన్ 2లో పులిహోర, చట్నీ, ఉడికించిన గుడ్డు, రాగిజావ అందిస్తారు. జోన్3లో పులిహోర, టామాటా లేదా పుదీన చట్నీ, గుడ్డు ఫ్రై, రాగిజావ అందిస్తారు,. జోన్ 4లో పులగం లేదా పులిహోర, పల్లీ చట్నీ, కోడిగుడ్డు ఫ్రై, రాగిజావ అందిస్తారు.

### సంక్రాంతి తర్వాత కొత్త మెనూ

బుధవారం జోన్ 1లో వెజ్ పలావ్, బంగాళాదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ, జోన్2లో అన్నం, కూరగాయల కూర, గుడ్డు, చిక్కీ ఇస్తారు. జోన్ 3లో అన్నం, 4రకాల కూరగాయలతో కూర, గుడ్డు ఫ్రై, చిక్కీ అందిస్తారు. జోన్ 4లో అన్నం, సాంబారు, గుడ్డు, చిక్కీ అందిస్తారు.

గురువారం జోన్ 1లో అన్నం, సాంబారు, గుడ్డు కూర, రాగిజావ, జోన్2లో వెజ్ రైస్, పులావ్, బంగాళాదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, రాగిజావ అందిస్తారు. జోన్3లో వెజిటేబుల్ రైస్, పలావ్, బంగాళాదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, రాగిజావ ఇస్తారు. జోన్ 4లో వెజిటేబుల్ రైస్, గుడ్డు కూర, రాగిజావ అందిస్తారు.

శుక్రవారం జోన్1లో పులిహోర, గోంగూర చట్నీ, లేదా కూరగాయలతో చట్నీ, గుడ్డు చిక్కీ అందిస్తారు. జోన్2లో అన్నం, ఆకుకూర పప్పు, గుడ్ ఫ్రై, చిక్కీ అందిస్తారు. జోన్ 3లో అన్నం, గుడ్డుకూర, చిక్కీ అందిస్తారు. జోన్4లో అన్నం, ఆకుకూరపప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ అందిస్తారు.

శనివారం జోన్1లో అన్నం, కూరగాయల కూర, రసం, రాగిజావ, స్వీట్ పొంగల్ అందిస్తారు. జోన్ 2లో అన్నం, ఆకుకూరలతో కూర, స్వీట్ పొంగల్, రాగిజావ ఇస్తారు. జోన్3లో అన్నం, టమాటా పప్పు, పప్పు చారు, బెల్లం పొంగలి, రాగిజావ అందిస్తారు. జోన్ 4లో అన్నం, కందిపప్పు చారు. బెల్లం పొంగలి, రాగిజావ అందిస్తారు.

# గ్రామ కంఠాల రీ సర్వే పక్కాగా జరగాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



**గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** గ్రామాల్లో స్వామిత్ర ద్వారా నిర్వహిస్తున్న గ్రామ కంఠాల రీసర్వే నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా నిర్వహించేలా పకడ్బందీ ప్రణాళిక ప్రకారం నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పంచాయితీ, సర్వే అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ తేజ తో కలసి గ్రామాలలో స్వామిత్ర ద్వారా జరుగుతున్న గ్రామ కంఠాల రీ సర్వే పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలోని 328 గ్రామాల్లో ఇప్పటికే 16 రెవెన్యూ గ్రామాల్లోని గ్రామ కంఠాల రీసర్వే పూర్తి అయ్యిందని, 50 గ్రామాలకు సంబంధించి మ్యాప్ లు వచ్చినందున గ్రామ కంఠాల రీసర్వేకు సంబంధించి ఇతర ప్రక్రియలు వెంటనే ప్రారంభించాలన్నారు.. రీసర్వే జరిగే గ్రామాల వారీగా పంచాయితీ, సర్వే, రెవెన్యూ, సచివాలయ ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేకంగా బృందాలను నియమించి, మరోసారి శిక్షణ అందించాలన్నారు. రీసర్వే ప్రక్రియలకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశించి వాటిని అధిగమించేలా మండల , డివిజన్ , జిల్లా స్థాయి అధికారులు నిరంతర పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, డీపీఓ సాయికుమార్, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, జిల్లా సర్వేయరు పవన్ కుమార్, ఎన్ఐసీ అధికారి బిమల్ కుమార్ పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉద్యోగాలు




నరసరావుపేట, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తోంది. దీనిలో భాగముగా నిరుద్యోగ యువతకు వారికి ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చే ఏర్పాటు చేస్తోంది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి), ఓంకాప్ , అల్ యూసఫ్ ఎంటర్‌పెరిజెస్. ఎల్ ఎల్ పి వారి సంయుక్త ఆధ్వర్యంలో సౌదీ అరేబియాలో పునరావాస కేంద్రాలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

ప్రోగ్రామ్ వివరాలు : అర్హత: బిఎస్‌సి నర్సింగ్, పోస్ట్ బిఎస్‌సి నర్సింగ్, వయోపరిమితి & లింగం: 40 సంవత్సరాలు & పురుషులు / స్త్రీలు, పని అనుభవం: కనీసం 1.5 సంవత్సరాలు, బిఎస్‌సి నర్సింగ్ / పోస్ట్ బిఎస్‌సి, ఖాళీల సంఖ్య: 100, ఎంపిక విధానం: సి.వి. షార్ట్‌లిస్ట్.

**అభ్యర్థులు భరించాల్సిన ఖర్చు:**

డేటా ఫ్లో - 900 SAR, INR - 20,000/- సుమారు.

ముమారిస్ రిజిస్ట్రేషన్ - 200 SAR, INR - 4,490/- సుమారు.

ముమారిస్ సర్టిఫికేషన్ - 900 SAR, INR - 20,000/- సుమారు.

ప్రో-మెట్రిక్ పరీక్ష - వి 290, INR - 24564/- సుమారు.

AL-Yousuf కోసం సర్వీస్ ఛార్జీలు 37,500 GST

ప్రయోజనాలు: సంవత్సరానికి 21 రోజులు చెల్లింపు సెలవులు, వారానికి 6 రోజులు, 8 గంటలు, కంపెనీ అందించే వైద్య బీమా & రవాణా, విమాన టిక్కెట్లు & వీసా ప్రక్రియ సర్వీస్ ఛార్జీలలో చేర్చబడింది, జీతం వివరాలు : పురుషుల జీతం %- 3500/-SAR, INR - 78,000/- సుమారు.స్త్రీ జీతం - 4000/- SAR, INR - 89,000/- సుమారు. ఉత్సాహవంతములైన అభ్యర్థులు ఈనెల 30వ తేదీలో గా %https://forms.gle/XoY8SHAdaZCtugb1A లింక్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. మరిన్ని వివరముల కొరకు ౦91- 998853335, 8712655686, 8790118349, 8790117279 నంబర్ నందు సంప్రదించగలరు

# దొంగే దొంగ అని అరిచినట్లుగా ఉంది జగన్ తీరు

(మొదటి పేజీ తరువాయి)

కుతంత్రాన్నీ ఆయన తన నిశ్శబ్దంతో సమర్ధవంతంగా తిప్పికొట్టారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం చంద్రబాబుపై 28 కేసులు వేసి... ఏమి నిరూపించలేక తోక ముడిచాడు. తండ్రి అపజయాలను చూసి అయినా జగన్‌రెడ్డికి బుద్ధి రాలేదు. "ఆకాశం మీద ఉమ్ము వేస్తే అది మనపైనే పడుతుంది" అనే నీతి సూత్రాన్ని మరిచి నిత్యం చంద్రబాబు నిజాయతీపై దండయాత్ర చేస్తూనే ఉన్నాడు... బొక్కబోర్లా పడుతూనే ఉన్నాడు. నాడు అధికారం కోసం బాబాయిని గొడ్డలితో చంపి "నారసురా రక్త చరిత్ర" అంటూ సీబీఐ విచారణ కోరిన జగన్... అధికార పీఠం ఎక్కిన తర్వాత సీబీఐ విచారణకు వెనక్కి తగ్గాడు, నిజానికి అతనికంటే అధికార దాహార్తులు ఎవరైనా ఉంటారా? బురదలో పొర్లిన పంది తనకు అంటిన బురద అందరికి అంటించడానికి తపన పడినట్టు, జగన్ రెడ్డి తన అవినీతి కేసుల బురదను ఇతరులపై అంటించి తన పరిపాలన మొత్తం కక్షసాధింపు రాజకీయాలకు వేదికగా మార్చాడు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ స్కాం, అమరావతి భూకుంభకోణం, ఫైబర్‌గ్రిడ్ అవినీతి, పోలవరం ప్రాజెక్ట్ అవినీతి ఆరోపణలు, హెరిటేజ్ ఫుడ్స్ కేసు వంటి లెక్కలేని ఆరోపణలతో తనదైన కుట్రల రాజకీయం నడిపించాడు. తన స్వార్ధ రాజకీయాలను కొనసాగిస్తూ, ఆధారాలు లేని కేసుతో 53 రోజుల పాటు చంద్రబాబుని జైల్లో పెట్టి రాక్షసానందం పొందాడు. జగన్మోహన్ రెడ్డిని నమ్మి గత ఐదేళ్లలో అప్రజాస్వామికంగా, స్వార్థపూరితంగా రెచ్చిపోయిన అధికారులు, నాయకులు ఇప్పుడు జైలు జీవితం అనుభవిస్తున్నారు. కొంత మంది బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఇంకా కొంత మంది తీవ్రవాదుల్లాగా అడ్రస్ తెలియని ప్రాంతాల్లో పరారీలో ఉన్నారు. మరికొంతమంది ముందస్తు బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలం వెళ్ళదీస్తున్నారు. జగన్ అనే మాయగాడు తన స్వార్థ రాజకీయాలు, వ్యక్తిగత ప్రయోజనాలు, అక్రమ సంపాదన, దోచుకున్న సొమ్మును దాచుకునేందుకు ఏ స్థాయి అధికారులను, నాయకులను అయినా వాడుకుంటాడానే విషయం ప్రజలు ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారు. తన తండ్రి ముఖ్యమంత్రి పదవి ఉపయోగించి అక్రమంగా మైనింగ్ లీజులు, ప్రాజెక్టుల కేటాయింపుల రూపంలో క్విడ్ ప్రోకో చేసి 58 కంపెనీలకు లాభం చేకూర్చి లక్షల కోట్ల సంపదను సొంతం చేసుకున్న నీచ చరిత్ర కలిగిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి. 13 సంవత్సరాల క్రితం, 2011లో సీబీఐ జగన్‌పై తొలి ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 2012 జనవరి 21న మొదటి ఛార్జిషీటు దాఖలు చేసింది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ కేసులపై ఎలాంటి పురోగతి లేదు. 2012-2013 మధ్య సీబీఐ 11 ఛార్జిషీట్లు, ఈడీ 9 చార్జిషీట్లు దాఖలు చేసింది. ప్రతి కేసులో ఏ1గా జగన్మోహన్‌రెడ్డి, ఏ2గా విజయసాయిరెడ్డి ఉన్నారు. మొత్తం 120 మంది నిందితులపై ఛార్జిషీట్లు దాఖలయ్యాయి, ఇంకా 860 మంది సాక్షులను కోర్టు విచారించింది. జగన్మోహన్‌రెడ్డి అక్రమాస్తుల వ్యవహారంలో మొత్తం 125 పిటిషన్ల విచారణ ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. ట్రయల్ కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు దాఖలైన పిటిషన్లలో దాదాపు 80 శాతం పెండింగ్‌లో ఉన్నాయి. 11 కేసుల్లో 86 డిశ్చార్జి పిటిషన్లు దాఖలయ్యాయి, ఏ ఒక్క డిశ్చార్జి పిటిషన్‌లోనూ తుది తీర్పు వెలువరించలేదు. ఇండియా "ఎస్కోబార్"గా పేరుగాంచిన జగన్‌రెడ్డి చంద్రబాబు లాంటి మచ్చలేని చంద్రుడు మీద ఆధారాలు లేని కేసులు పెట్టడం, వార్తలు రాయంచడం దారుణమైన చర్య." అని మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భూ సమస్యలను తక్షణమే పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం పేర్ల మార్పిడి , ఆక్రమణలు , నిషేధిత భూముల జాబితా నుండి తొలగించిన వాటి వివరాలు తెలుసుకోవడానికి రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ రెవెన్యూ సదస్సు లందు 56 సర్వీసులు ఉచితంగా ప్రజలు పొందవచ్చని తెలిపారు. అనంతరం మీడియా వారు ధాన్యం కొనుగోలుకు సంబంధించి అడిగిన ప్రశ్నకు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి వివరిస్తూ ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాల మేరకు వరి ధాన్యాన్ని కొంటున్నామన్నారు. ప్రస్తుతం మేఘాలు క్లౌడీగా వుండడంతో తేమ శాతం ఎక్కువగా వున్నప్పటికి కొనుగోలు చేయడం జరుగుతున్నదన్నారు. తేమ శాతం ఎక్కువగా వుందని రిజెక్ట్ చేయడం లేదని తెలిపారు. 17 శాతం వున్న ప్యాడీకి యంఎస్పీ ధర వస్తుందన్నారు. ప్యాడీ ఇవ్వడానికి సిద్దంగా వున్న వారి వద్ద నుండి మాయిశ్చర్ తో సంబంధం లేకుండా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ వచ్చిన సమస్యలను దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోలకు తహశీల్దార్ మరియు అగ్రికల్చర్ అధికారికి సూచనలు జారీ చేయడం జరిగిందని , వారు రైతు సేవా కేంద్రాలల్లో వున్న టెక్నికల్ పర్సన్స్ ను గ్రామాలకు తీసుకువెళ్ళి వివరాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు సాయంత్రం మరియు రేపటి రోజున వాహనాలను పెట్టి వరి ధాన్యాన్ని లిఫ్ట్ చేసి పొన్నూరులోనే వున్న ఏడు , ఎనిమిది రైస్ మిల్లులకు ట్యాగ్ చేయడం జరుగుతుందన్నారు. ఆ విధంగా వరి ధాన్యాన్ని అంతా రైస్ మిల్లులకు చేర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల ప్రత్యేక అధికారి మరియు పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నరసింహ రావు, పొన్నూరు తహశీల్దార్ జియాఉల్ హక్ , యంపీడీఓ చంద్ర శేఖర్ , డిప్యూటీ తహశీల్దార్ రాజా రమేష్ , అగ్రికల్చర్ అధికారి వెంకట రామయ్య , సివిల్ సప్లయిస్ డీటీ వెంకట రాజు , మండల రెవెన్యూ సిబ్బంది , ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సమస్యపై స్పందించిన పవన్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

తొందరగా తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు ఈ అక్రమ కట్టడాల వల్ల నీటిపారుదలకు తవ్విన కాలువలను పూర్తిగా పూర్తి కట్టడంవల్ల పైనుంచి వచ్చే కాలువ నీళ్లు రోడ్డు మీదకి వచ్చి రోడ్డును పాడు చేయడానికి నీరు ప్రథమ పాత్ర పోషిస్తున్నది కనుక ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇలాంటి అక్రమ కట్టడాలను అడ్డుకట్ట వేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు ఇలాంటి అక్రమ కట్టడాలు అరికట్టడం వల్ల ట్రాఫిక్ పైన జరిగే గొడవలను నియంత్రించవచ్చు అదేవిధంగా గతంలో చూసుకుంటే ఈ అక్రమ కట్టడాల వల్ల ఆర్టీసీ బస్సులు సైతం రోడ్డుపైన ఆపి గొడవ పెట్టుకున్న వైనాలు కోకొలలు ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి అక్రమ కట్టడాలను ఇలా అక్రమంగా కట్టిన అక్రమ దారులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు

## అంతర్జాతీయ స్థాయిలో తెనాలి విద్యార్థికి పురస్కారం




**తెనాలి, మేజర్ న్యూస్ :** ఢిల్లీలో నిర్వహించిన యూసీఎంఏఎస్ అంతర్జాతీయ, జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెనాలికి చెందిన అత్తోట హార్ధి రెండు చాంపియన్ పురస్కారాలు గెలుచుకుని పట్టణానికి గర్వకారణంగా నిలిచాడు. ఐతానగర్ కు చెందిన హార్ధి లెవల్ ఏటూ విభాగంలో పోటీ చేసి,అద్భుతమైన వేగం,ఖచ్చితత్వంతో సంక్లిష్టమైన అభాకస్ సమస్యలను పరిష్కరించి తన నైపుణ్యాన్ని చాటుకున్నాడు.ఈ గొప్ప విజయానికి కారణం హార్ధి యొక్క కఠోర సాధన, పట్టుదల, కుటుంబం,గురువుల అద్భుత మద్దతు ఈ విజయంతో హార్ధి దేశంలోని ప్రతిభావంతులైన యువ మేధావులలో ఒకడిగా నిలిచాడు.ఈ సందర్భంగా హార్ధి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "ఇలాంటి పెద్ద వేదికపై మా స్కూల్ , తెనాలి నుండి ప్రాతినిధ్యం వహించడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ విజయం నాకు ఇంకా ఉన్నత లక్ష్యాల కోసం కష్టపడే ప్రేరణనిచ్చిందని అన్నారు.హార్ధి విజయంతో తెనాలిలో హర్షాతిరేకాలను నింపింది. స్కూల్ విద్యార్థులు, కుటుంబ సభ్యులు ఘనతపై ఆనందం వ్యక్తం చేశారు.

## కోలాహలంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం

**వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం**



రాజుపాలెం మేజర్ న్యూస్:. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో 30 మంది అయ్యప్ప స్వాములు మాల వేసుకుని ఎంతో నిష్టతో స్వామి దీక్షబూని 41 రోజులు పూర్తిచేసుకుని బుధవారం గ్రామంలోని శ్రీ అన్నపూర్ణ సహిత మరకత కాశీ విశ్వేశ్వర ఆలయంలో( శివాలయం) బంధుమిత్రులతో కలిసి, అమీనాబాద్ బాబు గురుస్వామి తో ఇరుముడి కట్టించుకుని శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి బయలుదేరి వెళ్లారు, ముందుగా స్వాములు అందరూ కలిసి గ్రామంలో ఉన్నటువంటి అందరికీ మరియు బంధుమిత్రులకు సుమారుగా 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, వచ్చిన బంధుమిత్రులు అయ్యప్ప మాల ధరించిన పాములందరికి పూలమాలలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులకు స్పందన బాగుంది - రెవెన్యూ సిబ్బంది



**వెల్దుర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**
పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలంలో పట్లవీడు పంచాయతీ పరిధిలో నిర్వహించినటువంటి రెవెన్యూ సదస్సుకు ప్రజల వద్ద నుండి మంచి స్పందన లభిస్తుందని స్థానిక రెవెన్యూ సిబ్బంది తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో షేక్ బాషా మాట్లాడుతూ పట్లవీడు పంచాయతీ పరిధిలోని, పట్లవీడు, ఎర్రబాలెం, శివలింగాపురం గ్రామాల నుండి రైతులు తమ భూ సమస్యలపై పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సుకు అధిక సంఖ్యలో హాజరైనట్లుగా తెలిపారు. అదేవిధంగా పాస్ పుస్తకం లో మార్పులకు, 1బి, అడంగల్, లోని లోపాలను సరిచేసుకునేందుకు రైతులు ఆసక్తి చూస్తున్నారని, ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల రెవెన్యూ సిబ్బంది, పలువురు కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## బడి మధ్యలో ఎవరూ మానివేయకుండా చూడండి

- రామాపురం ఎంపీపీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**
మండల పరిధిలోని దమ్మాలపాడు గ్రామంలో ఎంపీపీ ఎస్ రామాపురం ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈఓ -2 సీతారామిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులను అడిగి ఆహార పదార్థాల రుచి వివరాలు తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను వేడిగా, రుచిగా, శుభ్రంగా విద్యార్థులకు అందించాలని మధ్యాహ్నం భోజనం ఏజెన్సీకి సూచించారు. తరచూ పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి, వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. సక్రమంగా బడికి హాజరయ్యాలా కృషి చేయాలన్నారు. బడి మధ్యలో ఎవరు మానివేయకుండా చూడాలని ఉపాధ్యాయులు ఆదేశించారు. ఎంఈఓతో పాటు ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు ఉన్నారు

# జనవరి 5న నవోదయ మోడల్ పరీక్ష

- శ్రీ సాయి మధుర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- 3,4,5,6,7,8 తరగతుల విద్యార్థులకు ఆహ్వానం
- ఉచిత ప్రవేశం.. ● రూ.20వేల బహుమతులు




వినుకొండ మేజర్ న్యూస్:- జనవరి 5వ తేదీన పట్టణంలోని శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్లోనవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్ - 2025ను నిర్వహించనున్నట్లు పాఠశాల డైరెక్టర్లు కావూరి సాయి కుమార్, ఆవులమంద బ్రహ్మయ్యలు వెల్లడించారు. పాఠశాలలో బుధవారం నవోదయ మోడల్ టెస్టు కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి వినుకొండ రచయితల సంఘం అధ్యక్షులు, యువ రచయిత తెల్లమేకల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై కరపత్రాన్ని ఆవిష్కరించారు. వినుకొండ నియోజకవర్గం లోని విద్యార్థినీ, విద్యార్థులు ఈ నవోదయ మోడల్ పరీక్షను సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని పిలుపు నిచ్చారు. ఉచితంగా పరీక్ష నిర్వహించటమేకాక తరగతుల వారీగా విద్యార్థులకు సుమారు రూ.20వేల రూపాయలు బహుమతులు ప్రధానం చేసేందుకు ముందు కొచ్చిన శ్రీ విజేత కాన్సెప్టు స్కూల్ యాజమాన్యాన్ని శ్రీనివాసరావు ప్రశంసించారు. శ్రీవిజేత టాలెంట్ స్కూల్ డైరెక్టర్ కావూరి సాయికుమార్ మాట్లాడుతూ తమపాఠశా లలో జనవరి 5వ తేదీన ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 12-30 వరకు జరిగే ఈ పరీక్షలో పాల్గొనే విద్యార్థులు జనవరి 3వ తేదీలోగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ పరీక్షకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని, పరీక్షకు హాజరయ్యే తల్లిదండ్రులకు, విద్యార్థులకు భోజన వసతి కల్పించటంతో పాటు సాయి మధుర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.20వేల నగదు బహుమతులు ఇస్తున్నామన్నారు. 5, 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించే పరీక్షల్లో 3 నుండి 8వ తరగతిలోపు విద్యార్థులందరూ పాల్గొని తమ ప్రతిభను పరీక్షించుకోవచ్చని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో పరీక్ష పేపర్లు సిద్ధం చేయటమేకాక, పరీక్ష నిర్వహించిన గంటలోపే ఓఎంఆర్ స్కానర్ మిషన్ ద్వారా ఫలితాలు ప్రకటించటం జరుగుతుందని, విజేతలకు బహుమతులు కూడా అదేరోజు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నవోదయ మోడల్గ్రాండ్ టెస్టు-2025కు హాజరయ్యే విద్యార్థులు సెల్ నెం. 9966655617, సెల్నెం.9182583688, సెల్ నెం. 9490035486ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ములక యాళ్లమందా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఇంజనీరింగ్ కాలేజీలో రాష్ట్రస్థాయి అంతర్ ఇంజనీరింగ్ కళాశాలల క్రీడా పోటీలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :**
స్థానిక హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఈ నెల 20 ,21 తేదీల్లో "ఆదర్శ్ 2024" పేరుతో రాష్ట్రస్థాయి అంతర్ ఇంజనీరింగ్ కళాశాలల క్రీడా పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణ మూర్తి తెలియజేశారు. బుధవారం స్థానిక అమరావతి రోడ్డు హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సమావేశ మందిరంలో కార్యక్రమాల గోడప్రతుల ఆవిష్కరించిన అనంతరం కార్యదర్శి రామకృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించుకొనే అవకాశం కలుగుతుందని వాళ్లలో శారీరక , మానసిక ఉల్లాసం కలుగుతుందని దాని వలన చదువులో ఏకాగ్రతతో వారు ఎంచుకున్న విజయాలు, విజయాలు అందుకోగలుగుతారన్నారు. క్రీడా పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నా మన్నారు. 20వ తేదీ క్రీడలను రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక విభాగం కమిషన్ చైర్పర్సన్ పోడపాటి తేజస్విని ప్రారంభిస్తారన్నారు. 21వ తారీకున జరిగే బహుమతి ప్రధానోత్సవానికి కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు పశ్చిమ శాసన సభ్యురాలు గల్లా మాధవి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని చెప్పారు. గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.ఐజక్ ప్రసాద్,వైస్ ప్రిన్సిపల్ వజ్రాల నర్సిరెడ్డి, క్రీడోత్సవాల సమన్వయకర్త డాక్టర్ కె వి ఎస్ దుర్గాప్రసాద్, సాంస్కృతిక విభాగాల సమన్వయకర్త కొల్లా సుస్మిత చౌదరి, కృష్ణార్జునరావు ఫిజికల్ డైరెక్టర్ క్రోసూరు రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

పెదకాకాని మేజర్ న్యూస్ :- ప్రజా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ రెవిన్యూ సదస్సులు దోహద పడతాయని ఆర్డీవో కె. శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన పెదకాకాని పంచాయతీ కార్యాలయం వద్ద రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఆరో తారీఖు నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో భాగంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రెవిన్యూ సంబంధిత సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఈ రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వచ్చిన అర్జీలను తక్షణమే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అర్జీ దారుల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి ఆన్లైన్లో అప్లోడ్ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కృష్ణ కాంత్ డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, సర్వేయర్ వీరాంజనేయులు, ఆర్ ఐ.శశాంక్, వీఆర్వోలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఏ లోటు లేకుండా చేస్తా



**క్రోసూరు, మేజర్ న్యూస్**
క్రోసూరు మండలం బాలమర్రు గ్రామంలోని ఎం.పి.పి స్కూలును సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలు తెలుసుకుని త్వరలో స్కూలు మరమ్మత్తులు చేయిస్తానని హామీ పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ భరోసా ఇచ్చారు.

# ఆర్ అండ్ బి, జీఎంసీ అధికారులు సమన్వయంతో పని చేయాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ , (మేజర్ న్యూస్)**

గుంటూరు నగరంలోని శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణంకు సంబందించిన క్షేత్ర స్థాయి పనులను ఆర్ అండ్ బి, నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో వేగంగా చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో ఆర్ అండ్ బి, జీఎంసి పట్టణ ప్రణాళిక అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ఎదురు చూస్తున్న శంకర్ విలాస్ ఆర్ఓబి కి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం తెలిపినందున నిర్మాణం కోసం రోడ్ విస్తరణ చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికే అరండల్ పేట, బ్రాడిపేట వైపు ప్రభావిత భవనాల యజమానులతో, ఏఈఎల్సి చర్చి, ఆర్సిఎం చర్చి ప్రతినిధులుతో సమావేశమయ్యామని, వారి నుండి సలహాలు, సూచనలు తీసుకున్నామని తెలిపారు. ఆర్ఓబి నిర్మాణం, సర్వీస్ రోడ్ మార్కింగ్ వంటి పనులను వేగంగా చేపట్టాలన్నారు. ఆర్ఓబి నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీస్, రైల్వే అధికారులతో కూడా సమన్వయం చేసుకోవాలని, అవసరమైతే జాయింట్ మీటింగ్ లు ఏర్పాటు చేయాలని సిటీ ప్లానర్ ని ఆదేశించారు. సమావేశంలో సిటీ ప్లానర్ రాంబాబు, ఆర్,బి ఎస్ఈ ఆర్.శ్రీనివాసమూర్తి, ఈఈ సి.విశ్వనాథరెడ్డి, డిఈఈ చిన్నయ్య, ఏసిపి రెహ్మాన్ పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం నూతన కమిటి

**నూజెండ్ల, మేజర్ న్యూస్**



నూజండ్ల మండలం రవ్వవరం కొండగురునాధస్వామి కొండ వద్ద గల విశ్వబ్రాహ్మణ అన్నసత్రం నందు ఆదివారం అధ్యక్షులు వాలిచర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన కొండగురునాధ స్వామి అన్నదాన సత్రం నూతన కమిటి ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడమైనది. గౌరవ అధ్యక్షులువాలిచర్ల వెంకటేశ్వర్లు, అధ్యక్షులు అద్దంకి సుధాకర్, మాట్లాడుతూ ఈ సత్రమునకు చుట్టుపక్కల ఉన్న ఆరు ఏడు మండలాల నుంచి ప్రజల విచ్చేస్తారని ఈ అన్ని మండలాలకు ఈ తిరుణాల అతిపెద్ద తిరునాళ్లగా జరుగుతుందని ఈ తిరుణాలకు విచ్చేసిన ప్రతి ఒక్క భక్తులు విశ్వబ్రాహ్మణులు ఆహారం పానీయము అందించటమే ఈ సత్యం యొక్క ప్రథమ లక్ష్యమని ఈ సత్రంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అందరము ఏకగ్రీవంగా ఎన్నుకున్నప్పటికీ అందరూ ఒకే తాటి మీద ఉండి ఈ సత్రాన్ని అభివృద్ధి చేస్తామని తెలియజేశారు..ప్రధాన కార్య దర్శి రామదుగు వెంకట శివ, కోశాధికారి కుందుర్తి హనుమంతాచారి,ఉపాధ్యక్షులు సత్తెనపల్లి బాలకృష్ణ, సహాయ కార్యదర్శి పదిర నాగబ్రహ్మాచారి, కార్య నిర్వహణ కార్యదర్శి జుజ్జూరి వాసు గార్లని నూజండ్ల, ముండ్లమూరు, దర్శి మండలాల వారు ఏకగ్రీవంగా ఎన్నుకొనడమైనది. ఈ కార్యక్రమం లో వినుకొండ విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు దీకొండ వెంకటాచారి, శనగపాటి నాగలింగాచారి, ఉలవలపూడి రాము,వద్దిపాటి కాశీ వెంకటాచారి, వేముల నల్లగట్ల ఈశ్వరాచారి, కుందుర్తి సీతారామాంజనేయులు, చింతలపూడి నాగాచారి, నూజండ్ల మండల నాయకులు మోతడక వీరాచారి, చింతలచెర్వు గురువాచారి,కనగాల ఆంజనేయులు, చందలూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు

**యద్దనపాడు, మేజర్ న్యూస్:**



ప్రజా సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులు దోహద పడతాయి అని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఆరో తారీకు నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం పలనాడు జిల్లా కలెక్టర్ శ్రీ.పి.అరుణ్ బాబు మండలం లోని సందెపూడి గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఈ రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. వచ్చిన అర్జీలను తక్షణమే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని అన్నారు. అర్జీ దారుల నుంచి అర్జీలను పరిశీలించి ఆన్లైన్లో అప్లోడ్ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత, మండల రెవెన్యూ అధికారి విజయ శ్రీ తదితరులు పాల్గొన్నారు..

# పిట్స్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు హాజరుకాక కళాశాల చైర్మన్ చందు రామారావు, కార్యదర్శి చందు విజయలక్ష్మి ఆధ్వర్యంలో. క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి వచ్చిన అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంట్లోను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆలూరి విశ్వప్రసాద్, ఆలూరి భానుచంద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కేసం.నేని శ్రీ అనిత, ప్రిన్సిపల్స్ పవన్ కుమార్, రాఘవేంద్ర విష్ణు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

# అవకాశాలు, సవాళ్లపై ఏ ఎన్ యు లో ఒక్కరోజు వర్క్ షాప్



ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్:- అంతర్జాతీయ హెల్త్ కేర్ పరిశ్రమ లో హెల్త్ కేర్ అడ్మినిస్ట్రేటివ్ ప్రొఫెషనల్స్ సవాళ్లు అనే అంశంపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో ఒక్కరోజు వర్క్ షాప్ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.గంగాధర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ హెల్త్ కేర్ పరిశ్రమలో హెల్త్ టూరిజం బాగా ప్రాచుర్యంలోకి వస్తుందన్నారు. ఈ పరిశ్రమను నిర్వహించే హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కు పరిశ్రమ యొక్క లోతైన అవగాహన, విషయ పరిజ్ఞానం గలవారై ఉండాలని సూచించారు. విలువలతో ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించాలని తెలియజేశారు. యాజమాన్యం , వైద్యులతో కలసి హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ విధులు నిర్వహించగలుగుతున్నారని అనేకమైన జటిల సమస్యలకు చక్కటి పరిష్కార మార్గాలు అన్వేషించగలుగుతున్నారని పేర్కొన్నారు. కృత్రిమ మేధతో వైద్యరంగం వినూత్నమైన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం మాట్లాడుతూ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ ఉద్యోగాలు సంపాదించడమే కాక వైద్య రంగంలో పరిశ్రమలను స్థాపించే స్థాయికి ఎదగాలని అందుకు అనుకూలమైన పాఠ్యాంశాలను ఈ కోర్సులో పొందుపరచాలని సూచించారు. మరో గౌరవ అతిథిగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానం, భావవ్యక్తీకరణ, సమయపాలన, మానవీయ విలువలు వంటి మంచి లక్షణాలతో సమున్నత లక్ష్యాలను చేరుకోవచ్చని ప్రోత్సహించారు. నేషనల్ హెల్త్ మిషన్ క్వాలిటీ ఇన్సూరెన్స్ రాష్ట్రస్థాయి సలహాదారు పసల జ్యోతి రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ వైద్య రంగంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నయని భారతదేశానికి అంతర్జాతీయ రోగుల సంఖ్య రోజుకి గణనీయంగా పెరుగుతుందన్నారు . అందుకు అనుకూలంగా హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్స్, ప్రొఫెషనల్స్ అన్ని విధాల సంసిద్ధంగా ఉండాలని నైపుణ్యత కలిగిన అడ్మినిస్ట్రేటర్స్ కు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ రంగం సవాలతో కూడినదని వాటినదిగమిస్తూ నాణ్యమైన వైద్య సేవలను రోగులకు అందించడంలో ఓ మంచి అవకాశం అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ 2005లోడిపార్ట్మెంట్ ప్రారంభించిన నాటి నుంచి 100% ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ డేవిడ్ రాజు, డాక్టర్ సాదిక్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

# భోజనం ప్యాకెట్లు అందజేత

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు నిర్వహిస్తున్న భరతమాత అన్నప్రసాద వితరణ పథకం 667వ రోజుకు చేరింది.బుధవారం పట్టణంలోని గీతా మందిరం వద్ద22 మంది నిరుపేదలకు, వృద్ధులకు మరియు యాచకులకు బోజన ప్యాకెట్లను అందించారు.ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన చీమకుర్తి భాస్కరరావు ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా దాత భాస్కరరావుకు దివ్వెల శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.గీతా మందిరం కమిటీ ముఖ్యులు కూరపాటి విజయ శంకర్,అన్నం వెంకట రమణ, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# మహిళా రక్షణ చట్టాలపై శిక్షణ శిబిరం




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

18 సంవత్సరాల లోపు ఆడపిల్లలను బహిర్గతంగా వేధించిన, అత్యాచారం చేసి చంపిన పోక్సో చట్ట ప్రకారం నేరమని అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బగ్గి నరసింహారావు అన్నారు.బుధవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయం సత్తెనపల్లి నందు పల్నాడు జిల్లా స్థాయి మహిళా రక్షణ చట్టాలపై శిక్షణ శిబిరంలో మాట్లాడారు. ఈ శిబిరానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ పల్నాడు, గుంటూరు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు. నరసింహారావు మాట్లాడుతూ 2012 సంవత్సరంలో ఆడపిల్లల రక్షణార్థం ప్రభుత్వాలు తీసుకొచ్చాయని తీసుకొచ్చినటువంటి చట్టం ఆడపిల్లలకు ఇబ్బంది జరిగినప్పుడు సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు. ఐసిడిఎస్ ఎసిడిపిఓ సంతోష కుమారి మాట్లాడుతూ..గృహంలో శారీరకంగా, మానసికంగా, ఆస్తుల పరంగా, గాయ పరచడం, ప్రాణహానితలపెట్టడం జరిగినట్లయితే చట్టరీత్యా నేర మవుతుందని అలాంటి వారిపై గృహహింస చట్టం వర్తిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్స్ మేడే వెంకటరమణ, గడ్డి పర్తి కోటి రత్నం, తోకల సాంబయ్య వివిధ ప్రాంతాల నుండి మహిళలు 62 మంది పాల్గొన్నారు.

# చివరి భూములకు సైతం నీరు అందేలా చూడాలి: ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

క్రోసూరు,మేజర్ న్యూస్: కాలువల చివరి భూములకు నీరు అందేలా నూతనంగా ఎన్నికైన డిసి ల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కృషి చేయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గంలోని నాలుగు డిసిలకు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులు,ఉపాధ్యక్షులు గా ఎన్నికైన వారికి అభినందన సభ పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. పెదకూరపాడు డిసి అధ్యక్షులుగా వడ్లమూడి అప్పారావు ఉపాధ్యక్షులుగా మందాది నరసింహారావు , అమరావతి డిసి అధ్యక్షులుగా భవిరిశెట్టి వెంకటేశ్వరరావు,ఉపాధ్యక్షులుగా పతకమూరి రామారావు, క్రోసూరు డిసి అధ్యక్షులుగా ధూళ్ళ సాంబశివరావు ఉపాధ్యక్షులుగా కందుల నాగేశ్వరరావు, ఛామర్రు డిసి అధ్యక్షులు పసుపులేటి పాపిరెడ్డి,ఉపాధ్యక్షులు కుకట్ల గోపి వేల్పూరు లను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు.



అభినందన సభలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ కాలువలకు ఎంత నీరు ఎప్పుడు కావాలి అనేది రైతులకు మాత్రమే తెలుస్తుందన్నారు. నీటి సంఘాల్లో వీరిని భాగస్వాములను చేసి అధికారం ఇస్తే దేశానికి వెన్నెముకగా చెప్పుకునే కర్షకునికి సరైన న్యాయం జరుగుతుందనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో సాగునీటి వ్యవస్థను సర్వ నాశనం చేశారని దీంతో సరైన కేటాయింపులు లేక సాగునీటి సరఫరా వ్యవస్థలు నిర్వీర్యమై పోయాయన్నారు. తోటి రైతులకు మేలు జరిగేలా నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘాలు పని చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి వెన్నా సాంబశివ రెడ్డి, అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం,క్రోసూరు మండల పార్టీ అధ్యక్షులు బాషా, పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్,అమరావతి మండలం పార్టీ అధ్యక్షులు మల్లాది విష్ణు, స్టేట్ బిసి సెల్ ఉపాధ్యక్షులు నల్లమేకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ

మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: మాచర్ల పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో గల స్వామి వివేకానంద సేవా ఆశ్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని రామకృష్ణ సేవా సమితి స్థాపకులు మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి అనేక మంది నిరుద్యోగులకు, విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహించామని ప్రస్తుతం మరొక బ్యాచ్ శిక్షణకు సిద్ధమవుతుందని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా మా సేవా సమితి ఆధ్వర్యంలో ప్రస్తుతం ఎన్నో సేవా కార్యక్రమాలుచేస్తున్నా మని, ముందు ముందు రోజులలో ఇంకా మరెన్నో చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, నిరుద్యోగులు కంప్యూటర్ టీచర్స్ పాల్గొన్నారు.

## డీసీచైర్మన్ లను ఘనంగా సన్మానించిన నాగ శ్రీను రాయల్

**వినుకొండ మేజర్ న్యూస్:-**



నీటి సంఘం ఎన్నికల్లో నూతనంగా ఎన్నుకున్న డీసీ చైర్మన్లను వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ డీసీ చైర్మన్లు రావుల బుజ్జి, ముత్తినేని ఏడుకొండలు, నక్క బుల్లేశ్వర్ రెడ్డిని శాల్వాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూజెండ్ల టిడిపి మండల అధ్యక్షుడు మీసాల మురళి,ముండ్రు సుబ్బారావు, జనసేన పార్టీ నూజెండ్ల మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి రజబాబు, సింగంశెట్టి శ్రీరామ్ మూర్తి,మాజీ ఎంపిటిసి తోక శీను,అప్పిశెట్టి సునీల్,రావుల శేషగిరి, పగడాల అజయ్, తుంగ సాయి, అప్పిశెట్టి కార్తీక్, లింగం గణేష్, వేముల వీరంజి,రావుల అనిల్ కుమార్ మరియు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఆధునికీకరించిన అంగన్వాడీ కేంద్రం ప్రారంభం

## స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

మంగళగిరి మేజర్ న్యూస్ : ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో ఆత్మకూరులోని కొత్తపేటలో కోకా కోలా కంపెనీ సౌజన్యంతో ఆధునికీకరించిన అంగన్వాడీ కేంద్రంను ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ బుధవారం నాడు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో అంగన్వాడీ కేంద్రంను ప్రారంభించినట్లు చెప్పారు. కోకా కోలా కంపెనీ వారి సౌజన్యంతో రూ. 6 లక్షలతో అంగన్వాడీ కేంద్రంను నూతనంగా ఆధునికీకరించి అన్నిరకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు. అంగన్వాడీ టీచర్లు అంటే తల్లి తర్వాత తల్లి లాంటి వారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం



జరుగుతుందని అన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్ల, పోషణ వాటిక, వర్షపు నీటి నిర్వహణ, మొక్కలు పెంపకం, మౌలిక సదుపాయాలు వంటి మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలను చిన్న చూపు చూశారని విమర్శించారు. జీతాలు పెంచమని 42 రోజుల పాటు ధర్నాలు చేసిన అంగన్వాడీలను జగన్ పోలీసులతో కొట్టించి ఉద్యోగాల నుంచి తొలగించారని మండిపడ్డారు. జగన్ కక్ష్య సాధింపుతో ఒక అంగన్వాడీ టీచర్ ను ట్రాక్టర్తో తొక్కించి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కె విజయలక్ష్మి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మండల ప్రధాన కార్యదర్శి మల్లర్సి మల్లవరపు వెంకట్రావు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, సీనియర్ నాయకులు కొమ్మా లవ్ కుమార్, మండల కమిటీ ఉపాధ్యక్షులు కొమ్మా సుకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి వెంకట్రావు, సిపిడివో ఏ సులోచన, సూపర్ వైజర్ భవాని, కోకా కోలా నేషనల్ మేనేజర్ యూ శివ రెడ్డి, మోత్కూరి రవి, తాటి గణేష్, పలువురు అంగన్వాడీలు తదతరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా వడ్లమూడి అప్పారావు ఏకగ్రీవ ఎన్నిక



**పెదకూరపాడు మేజర్ న్యూస్:**

పెదకూరపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా రెండవ పర్యాయం వడ్లమూడి అప్పారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఎలక్షన్ ఆఫీసర్ గంగానాయక్ చేతుల మీదగా ఆయన ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. అప్పారావు ఎన్నిక పట్ల కూటమి ప్రభుత్వ నాయకులు రైతులు హర్షం ప్రకటిస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అందులో భాగంగానే నీటి సంఘాలను ఏర్పాటు చేసి తద్వారా ప్రతి ఒక్క ఎకరాకు నీటిని అందించి రైతుల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతుందని తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ సభ్యులు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సుస్థిరాభివృద్ధిపై శిక్షణా కార్యక్రమం



**నూజెండ్ల మేజర్ న్యూస్:-**

మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిరాభివృద్ధి కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు మేడం జయరాంరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్క అధికారి ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం చివరి రోజు కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య,మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి, ఈ ఓ పి ఆర్ డి రవీంద్ర,ఏపీవో ఆంజనేయరాజు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండ్రప్రోలులో రెవెన్యూ సదస్సు

**నూజెండ్ల మేజర్ న్యూస్:**



దీర్ఘకాలంగా పరిష్కారానికి భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహాసీ ల్దార్ రమేష్ కుమార్ తెలిపారు. మండలంలోని కొండ్రప్రోలు గ్రామంలో మంగళవారం తహాసీల్దార్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఎమ్మార్వో మాట్లాడుతూ భూసమస్యల పై రైతులు పలు అర్జీలు రూపంలో అందించినట్లు చెప్పారు. పరిష్కారం చేయగల సమస్యలు వెంటనే చేస్తున్నట్లు చెప్పారు.పేర్లు మార్పు,పాస్ పుస్తకాలు, పొజిషన్ సర్టిఫికెట్, అడంగల్ కరెక్షన్, భూ వివాదం సంబంధించిన సమస్యలు నిర్ణీత సమయంలో పరిష్కారానికి చర్యలు చేపడుతమన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖ అధికారులు సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఫలాలు గ్రామాలకు అందాలి

### ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :

అభివృద్ధి ఫలాలు గ్రామాలకు అందినప్పుడే గ్రామ స్వరాజ్యం పరిపుష్టి చెందుతుందని ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ లో భాగంగా చేపట్టిన లోకలైజ్డ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ ( ఎల్ ఎస్ డీ జీ ) శిక్షణ కార్యక్రమం జరిగింది. మండల ప్రజా పరిషద్ కార్యాలయం లో జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవడం లో భాగంగా గ్రామ స్థాయి లో 9 అంశాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలను గురించి వివరించారు. 17 లక్ష్యాల లోని కీలక అంశాల సాధనకు ప్రణాళికను తెలియజేశారు . విస్తరణ అధికారి కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి ముందుగా గ్రామ స్థాయిలో జరిగినపుడే ఆ ఫలాలు త్వరగా ప్రజలకు అందుతాయని వివరించారు. ఎంపిహెచ్ ఓ శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్వైజర్ అనంతలక్ష్మీ, ఎపియం సమాధానం, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ లు శిక్షణా కార్యక్రమంలో పాల్గొని ఆయా అంశాల పట్ల అవగాహన కల్పించారు.విఆర్వో ,మహిళా పోలీసు, వెటర్నరీ అసిస్టెంట్ లు,విలేజ్ సర్వేయర్స్ ,ఎనర్జీ అసిస్టెంట్స్ ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముప్పాళ్ళ వనికుంటలో పొలం పిలుస్తుంది



**ఈపూరు, మేజర్ న్యూస్**

పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఉద్దేసించి మండల వ్యవసాయ అధికారి రామినేడి రామా రావు మాట్లాడుతూ మిరపలో బులుగు, తెలుపు, పసుపు రంగుల అట్టాలను నల్లి ఉధృతిని తెలుసుకోవడానికి ముందుగా ఏర్పాటు చేసు కోవాలని చూచించారు. రైతు సేవా కేంద్రాలలో " ధాన్యం కోనుగోలు " చేయటం జరుగతుంది అని రైతు సోదరులకు తెలియజేశారు . అవకాశం ఉన్న ప్రతీ రైతు దీనిని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.అలాగే pmk-isan ekyc పెండింగ్ వున్న వారు అలాగే మీ ఆధార్ కి బ్యాంక్ లింక్ లేని వారు పోస్టల్ అకౌంట్ ఓపెన్ చేసుకోవా లని సూచించినారు,త్వరగా కంప్లీట్ చేసుకోవాలని, చేసుకొంటే వెంటనే నగదు వారి ఖాతా లో పడుతుందని చెప్పటం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవ సాయ సహాయకులు. రాచకొండ శివ గాయత్రి,కె. ఆనంద్ బాబు, గ్రామ నాయకులు రాపర్ల జగ్గారావు (టిడిపి జిల్లా కార్యదర్శి), విడపలపాటి హనుమయ్య (ముప్పాళ్ళ మాజీ సర్పంచ్), పులుకూరి నాగార్జున (నీటి సంఘం ప్రెసిడెంట్), జస్ట్ బుచ్చారావు, సూరే వెంకట నరసయ్య, ఓట్ల పాపారావు, కంచేటి చంద్ర రావు, గ్రామ పెద్దలు మరియు రైతు సోదరులు ఈ కార్యక్రమం లో పాల్గొనటం జరిగినది.

## ఉపాధి హామీ పథకం మీటింగ్

**వినుకొండ మేజర్ న్యూస్**



ఉపాధి హామీ పథకాల అంశాలు గురించి తెలియపరిచారు.90 రోజులు హౌసింగ్ ఎస్టిమేట్స్ మరియు డిమాండ్ గురించి మాస్టర్స్ పేమెంట్ గురించి, గడ్డి పేపకం ఎస్టిమేట్స్ 18 ఏకరాలు వేయటం గురించి,నడిగడ్డ మల్బరీ షేడ్ 1 ఎస్టిమేట్స్ గురించి 4 గోకులం షేడ్స్ నిర్మాణాలు వీటికి మాస్టర్స్ డిమాండ్ పెట్టుట, వెంకుపాలెం నర్సరీ ఎస్టిమేట్స్ వేయటం. పండ్ల తోటలు కు పేమెంట్ చేయుట మరియు ఈ సంవత్సరం నాటిన మొక్కలుకు వాచ్ అండ్ వార్డ్ కు డిమాండ్ పెట్టుట, అమృత సరోవర్ 2.0కి చెరువులు కుంటలు గుర్తించటం. ఫిష్ పాండ్స్ గుర్తించటం.75 నుండి 100 రోజుల కుటుంబాలకు డిమాండ్ పెట్టుట కుటుంబాలకు డిమాండ్ పెట్టుట మరియు పనికి వచ్చే వారికి డిమాండ్ పెట్టుట.1 జాబ్ కార్డ్స్ సర్వే చేసిన చనిపోయిన వారి జాబితా మరియు కొత్త జాబ్ కార్డ్స్ దరఖాస్తులు పేర్లు రాయటం జిరాక్స్ అందచేయటం జరిగింది

### ఘనంగా స్వచ్ఛ హృదయ చారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవం

**గుంటూరు మేజర్ న్యూస్ :**



సెమీ క్రిస్మస్ వేడుకలను గత ఎనిమిది సంవత్సరాల నుండి నిర్వహిస్తూ క్రీస్తును పోలిన ప్రేమను పోలి ఉండి క్రీస్తు జన్మదిన వేడుకలలో పేదలకు దుస్తులు పంపిణీ నిర్వహించడం చాలా సంతోషం గా ఉందని స్వచ్ఛ హృదయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జొన్నలగడ్డ రాజమోహన్ పేర్కొన్నారు. గుంటూరు నగరంలోని కొరటపాడు హనుమయ్య నగర్ లో ఘనంగా స్వచ్ఛ హృదయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా చైర్మన్ జొన్నలగడ్డ రాజమోహన్ దంపతుల చేతుల మీదుగా సుమారు 200 మంది చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చైర్మన్ రాజమోహన్ ని సంఘ సభ్యులు సన్మానించారు. ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవటం ఆనందదాయకంగా ఉందని సంఘ సభ్యులు, కాల నీవాసులు అభినందనలు తెలిపారు.

## భీమా చెల్లించండి.. భరోసా కల్పిస్తుంది

**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**

ఎకరా వరి పంటకు రూ. 630 లు ఇన్సూరెన్స్ చెల్లిస్తే పకృతి విపత్తులు సంభవించినప్పుడు ఆర్థిక భరోసా కల్పిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. మండల వ్యవ సాయ అధికారి అరుణతో కలిసి ఆయన గ్రామంలోని పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ వరి కి భీమా దరఖాస్తుచేసుకొనుటకు దగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్ నువ్వు సంప్రదించాలన్నారు. వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు.

## కరాలపాడు, చెన్నాయపాలెంలో పొలం పిలుస్తోంది

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్**

పిడుగురాళ్ల మండలములోని కరాలపాడు, చెన్నాయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మిరప, కంది పంటల క్షేత్ర సందర్శన చేయడం జరిగింది.



మిరప పంటలో తామర పురుగులు ఆశించే అవకాశం ఉంది కాబట్టి, రైతులందరూ సామూహికంగా నీలి, పసుపు రంగు అట్టలను పొలంలో అక్కడక్కడ అమర్చి పురుగు ఉధృతిని గమనించాలి. పొలములో అక్కడక్కడ ప్రొద్దు తిరుగుడు మొక్కలను ఎర పంటగా వేసుకోవాలి. అలాగే అజాడిరక్టిన్10000 పిపిఎం 2.0 మి.లీ, 0.5 గ్రా సర్ఫ్ లేదా ట్రైటాన్ 100% ను లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి అని సూచించారు. కంది పంటలో మారుకా మచ్చల పురుగు ఉధృతిని గమనించుకొని, క్లోరిఫైరిఫాస్ 2.5 మి.లీ 1 లీటర్ నీటికి లేదా ఫ్లూబెండమైడ్ 50గ్రా 1 లీటర్ నీటికి లేదా కొరాజెన్ 60 మి.లీ 1 లీటర్ నీటికి కలుపుకుని పిచికారి చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి, వై మోహన్, వ్యవసాయ అధికారి ఎన్ శ్రీనివాస్ రెడ్డి, వి ఏ ఏ షేక్ రేష్మా, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్ పరిశీలన

**బొల్లాపల్లి మేజర్ న్యూస్**

బొల్లాపల్లి మండల మాజీ తెలుగుయువత అధ్యక్షులు బొప్పూడి శ్రీనివాస్ మాట్లాడుతూ గోకుల్ షెడ్లు వల్ల చిన్న తరహా రైతులకు ఎంతో లబ్ధి పొందవచ్చని ఈ గోకుల్ షెడ్ లోనే ప్రోగ్రామ్ను 2014లో ఉన్న టిడిపి గవర్నమెంట్ స్టార్ట్ చేసి నప్పటికీ దాని నుంచి లబ్ధి పొందలేక పోవటం వల్ల తరువాత వచ్చిన గవర్నమెంట్ ని తీసివేయడం జరిగింది మళ్లీ వచ్చిన టిడిపి గవర్నమెంట్




చిన్న తరహా రైతులను దృష్టిలో ఉంచుకొని గోకుల్ షెడ్ అనే కొత్త ప్రాజెక్టుని తీసుకువచ్చి ప్రజలకు దగ్గర చేసే విధంగా రూపకల్పన చేసిందని ఈ గోకుల షెడ్డు ద్వారా ప్రజలు లబ్ధి పొందడానికి కానీ చిన్న తరహా పరిశ్రమలకు కానీ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు యూనిట్ ఇన్చార్జ్ గంగినేని రమణయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు గుర్రం నరసింహారావు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు రాచపల్లి ఏడుకొండలు సీనియర్ నాయకులు కాట్ల వెంకటేశ్వర్లు పోక రాజు ముత్తినేని వెంకట కోటయ్య నాయకులు ధూపాటి ఎర్రకోటయ్య, పిట్టల గోవిందు నన్నేపోగు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గంగినేని రాఘవకు ఘన సన్మానం

నూజండ్ల మేజర్ న్యూస్ :మండలం లోని కంభంపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సమాజ సేవ తత్పరులు, గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగినేని రాఘవ డిసి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా సన్మానించి ,అభినందనలు తెలియ జేస్తున్న వినుకొండ పట్టణంలోని ప్రైవేట్ స్కూల్స్ , కాలేజీల యాజమాన్యం.



## 10వ తరగతి పరీక్షల హాల్ టిక్కెట్లలోని తప్పులను సరిచూడండి

**గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక**



**గుంటూరు మేజర్ న్యూస్ :** మార్చి–2025లో జరిగే 10వ తరగతి పరీక్షల హాల్ టిక్కెట్ల నందు ఎటువంటి తప్పులు దొర్లకుండా వుండేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల సంచాలకులు వారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు అందరూ పాఠశాల రికార్డులు అనుసరించి మరో సారి తప్పులను సరి చూడాలని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని పాఠశాలలకు సంబంధించిన వెబ్సైట్లలో ఈ నెల 19-12-2024 నుండి 23-12-2004 వరకు తమ తమ లాగిన్ ల ద్వారా విద్యార్థుల వ్యక్తిగత, పాఠశాల రికార్డులను సరిచేసుకొనుటకు అవకాశం ఉన్నదని తెలిపారు. ప్రధానంగా విద్యార్థి పేరు, తల్లి, తండ్రి పేర్లు, పుట్టిన తేది సవరణ, ప్రథమ, ద్వితీయ భాషా కాంబినేషన్ ఎన్నుకోవడంలో సవరణ, మీడియంలో సవరణ, ఓఎస్ ఎస్ సి సబ్జెక్టులు/విద్యార్థుల కోడ్లు, 10వ తరగతి పరీక్షలలో ఒకేషనల్ సబ్జెక్టు / కోడ్స్ ఆఫ్ ది స్టూడెంట్స్, విద్యార్థి పుట్టుమచ్చల సవరణ, విద్యార్థి ఫోటో వారి సంతకం అన్ని సరి చూడాలని కోరారు.

కాబట్టి జిల్లాలోని అందరు ప్రధానోపాధ్యాయులు ఇటీవల ఆన్ లైన్ ద్వారా నమోదు చేసిన 10వ తరగతి విద్యార్థుల నామినల్ రోల్స్ నందు ప్రధానోపాధ్యాయులు ఏమైన తప్పులు వున్నచో పై తెల్పిన విషయములు సవరణ చేసి హాల్ టిక్కెట్లలో ఎటువంటి తప్పులు లేకుండా. వచ్చువిధముగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా సి.వి. రేణుక తెలిపారు.

## నేడే జీఎంసీలో సెమీ క్రిస్మమస్ వేడుకలు

**కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థలో ఉద్యోగుల అభ్యర్ధన మేరకు 2016 నుండి సెమీ క్రిస్టమస్ వేడుకలు జరుగుతున్నాయి. 2004 నుండి సంక్రాంతి సంబరాలను 3రోజుల పాటు ఎన్టీఆర్. స్టేడియంలో జరుగుతున్నాయి. రంజాన్, బక్రీద్ పండుగలకు ఆయా ప్రార్ధనా మందిరాలలో మౌలిక వసతులను జీఎంసి చేపడుతుంది.కుల, మతాలకు అతీతంగా నగరపాలక సంస్థ ఉంటుందని, ఎవ్వరి మనోభావాలను కించపరచడం జరగదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికల వలన సెమీ క్రిస్టమస్ వేడుకలకు వర్షం వలన ఇబ్బందులు లేకుండా వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేయాలని తొలుత నిర్ణయించామన్నారు. ఈ ఏడాది కూడా యధావిధిగానే జీఎంసి ప్రాంగణంలోనే సెమీ క్రిస్టమస్ వేడుకలు గురువారం (19వ తేదీ) సాయంత్రం జరుగుతాయని పేర్కొన్నారు

## ఏపీలో షాక్ కొడుతున్న విద్యుత్ బిల్లులు

**నరసరావుపేట, మేజర్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్లో డిసెంబర్ నెల విద్యుత్ బిల్లులతో కొత్త సర్దుబాటు భారం మొదలైంది. ఏపీ ఈఆర్సీ ఆమోదంతో రూ. 6072 కోట్ల వసూళ్లను విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రారంభించాయి. కొత్త సర్ఛార్జీలతో విద్యుత్ బిల్లులు గణనీయంగా పెరిగాయి. ప్రస్తుతం ఏపీలో మూడు రకాల సర్దుబాటు చార్జీలు వసూలు చేస్తున్నారు. వచ్చే నెల నుండి మరో సర్దుపోటు పడనుంది. మొత్తం 15,484 కోట్ల రూపాయల విద్యుత్ భారం రాష్ట్ర ప్రజలపై పడనుంది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల తిరగకముందే 15,484 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపుతుంది . 2022 -23 సంవత్సరాల్లో వినియోగించుకున్న విద్యుత్ పై 6072 కోట్ల రూపాయల సర్దుబాటు చార్జీల వసూలు మొదలైంది. నెల నుండి 2023 -24 సర్దుబాటు చార్జీ 9412 కోట్ల రూపాయల భారం పడనుంది.2014-19 ట్రూ అప్ చార్జీలుగా గత నెల బిల్లులపై 40 పైసలు సర్దుబాటు చార్జీ వసూలు చేస్తున్నారు. తాజాగా మూడవ సర్దుబాటు చార్జీ బిల్లులో వేశారు, వచ్చేనెల 4వ సర్దుబాటు చార్జీ కలపటానికి రంగం సిద్ధం అయ్యింది. సర్దుబాటు ఛార్జీలతో ఈ నెల బిల్లులలో 10 శాతం నుండి 30 శాతం వరకు బిల్లులు పెరిగాయి. విద్యుత్ బిల్లుల్లో సర్దుబాటు ఛార్జీల భారంపై పోరాటాలకు సీపీఎం సిద్ధం అవుతోంది. బిల్లులో వినియోగించిన విద్యుత్ ఛార్జీలు 30 శాతం ఉంటే సర్దుబాటు చార్జీలు, అదనపు చార్జీలు 70 శాతం ఉంటున్నాయి. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని, తగ్గిస్తామని మాట ఇచ్చిన కూటమి మాట తప్పి ప్రజలను వంచించిందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు.

# ప్రజల దాహం తీర్చే అమృతధార జల్ జీవన్ మిషన్

- గత ప్రభుత్వంలో చేసిన జల్ జీవన్ మిషన్ పనులన్నీ నిరుపయోగం
- కరళ రూ.45 వేల కోట్లు ప్రతిపాదనలు ఇస్తే.. ఏపీ రూ.26 వేల కోట్లకే ప్రతిపాదనలే పంపింది
- గత పాలకుల తప్పిదాలతో పథకం అస్తవ్యస్తం
- కేంద్ర మంత్రిని రూ రూ.70 వేల కోట్లు కావాలని కోరాం
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

'జల్ జీవన్ మిషన్ పనుల్లో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలి. ఇప్పుడున్న నీటి వనరులకు కొత్తరూపు తీసుకురావడంతో పాటు కొత్త నీటి వనరులను సృష్టించుకోవడం అవసరం. నీటి నిర్వహణ, సరఫరా విషయంలోనూ పటిష్టమైన ప్రణాళిక ఉండాల'ని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందించాలనే బృహత్తర ప్రణాళికకు అంతా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. జల్ జీవన్ మిషన్ పనులకు ఎలా మొదలుపెట్టాలి... ఎలా ముందుకు తీసుకెళ్లాలి... పటిష్టంగా ఎలా పూర్తి చేయాలనే విషయాలను అధికార యంత్రాంగం సమన్వయం చేసుకొని పనిచేయాలని, కేవలం పనులు చేసి వదిలేయడం కాకుండా, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు (గ్రీవెన్స్) కోసం కూడా ప్రత్యేక సమయాన్ని కేటాయించాలన్నారు. జల్ జీవన్ మిషన్ పథకం సమర్థంగా అమలు చేసేందుకు, జిల్లావారీగా ప్రత్యేక డీపీఆర్ తయారు చేసేందుకు, పథకం ఫలాలను వినియోగించుకునేందుకు అన్ని జిల్లాల పంచాయతీరాజ్, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగం అధికారులతో 'అమృతధార' కార్యక్రమం వర్క్ షాపును విజయవాడలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరై కీలకోపన్యాసం చేశారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ. "గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల తాగు నీటి అవసరాలను గుర్తించి ముందుకు వెళ్లాలి. జల్ జీవన్ పనులన్నీ ప్రజలకు ఫలాలు అందించాల్సిన తరుణంలో వారి సూచనలకు పెద్దపీట వేయాలి. జన వనరుల లభ్యత, వాటి నుంచి పొందాల్సిన ప్రయోజనం, ఇతర అంశాలను నిశితంగా పరిశీలించి శాశ్వతంగా ఫలితాలు అందేలా జల్ జీవన్ మిషన్ పనులను మొదలుపెట్టాలి.

**ఇప్పటికీ తాగు నీటి కోసం ఇబ్బందులు తప్పడం లేదు**

స్వాతంత్ర్యానంతరం భారతదేశం ప్రజలకు తాగు నీటిని అందించేందుకు లక్షల కోట్లను ఖర్చు చేసింది. ప్రతి మనిషికి స్వచ్ఛమైన తాగు నీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. ప్రతి మనిషికీ సగటున రోజుకి 55 లీటర్ల మంచి నీరు అందించాలనే ఉన్నత లక్ష్యంతో 2019లో జల్ జీవన్ మిషన్ పథకం ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షల మేరకు మొదలైంది. భీష్మ ఏకాదశి రోజు ఉపవాసం సందర్భంగా కాని, రంజాన్ రోజుల్లో ముస్లిం సోదరులు పాటించే ఉపవాస దీక్షల్లో గాని ఒక పూట నీరు అందకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో చాలా మందికి తెలుసు. 2008లో ఆదిలాబాద్ తండాల్లో తిరుగుతున్నపుడు చూపులేని ఓ వృద్ధురాలు కాస్త నీళ్లిప్పించయ్యా.. అన్న మాట నాకెప్పుడూ తల్చుకున్నా కళ్లలో గిర్రున నీళ్లు తిరిగేలా చేస్తాయి. నా శాఖల్లో అత్యంత కీలకమైంది.. నాకు ఇష్టమైంది గ్రామీణ ప్రాంతాలకు తాగునీటి అందించే కీలక బాధ్యత. స్వచ్ఛమైన తాగునీరు అందితే ప్రజల సంతోషం అంతాఇంతా కాదు. వారికి స్వచ్ఛమైన నీరు అందితే చాలావరకు ఇతర సమస్యలు తొలగిపోతాయి. ప్రజలంతా ఆనందంగా ఉండటానికి మంచినీరు అందడం అనేది ప్రధానం.

**కేరళ కంటే తక్కువగా ప్రతిపాదనలు**

ఈ మంత్రిత్వ శాఖ బాధ్యతలు చేపట్టాక జల్ జీవన్ మిషన్ పనుల గురించి పలుమార్లు సమీక్ష చేశాను. ఇంతటి కీలకమైన పథకం, ప్రజలందరికీ మేలు చేసే ఈ పథకం తీరుతెన్నులను, జరిగిన పనులను తెలుసుకున్నాను. అనుకున్నంత విజయవంతంగా పనులు జరగలేదని అర్ధమైంది. 2019లో జల్ జీవన్ మిషన్ పథకం ప్రారంభించే ముందు ప్రతి రాష్ట్రం తాగునీటి అవసరాలకు సంబంధించి, ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించేందుకు ఎంత మేర నిధులు అవసరం అవుతాయని కేంద్ర ప్రభుత్వం – రాష్ట్రాలను ప్రతిపాదనలు అడిగినపుడు ఉత్తర ప్రదేశ్ రూ. 1.50 లక్షల కోట్లు, మధ్యప్రదేశ్ రూ. 83 వేల కోట్లు, గుజరాత్ రూ.32 వేల కోట్లు, కేరళ రూ.45 వేల కోట్లు అడిగింది.

**గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వలేదు**

దీంతో కేంద్రం మొదటి దశలో రూ.4,787 కోట్ల పనులు మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వ పథకాల్లో కచ్చితంగా రాష్ట్ర వాటాగా మ్యాచింగ్ గ్రాంటు కేటాయించాలనే నిబంధన ఉంటుంది. జల్ జీవన్ మిషన్ పనులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన మ్యాచింగ్ గ్రాంటు కూడా విడుదల చేయకపోవడంతో కేంద్రం ఇచ్చిన నిధులను కూడా సద్వినియోగం చేసుకోలేకపోయాం.

**పథకం ఆశయాలకు తూట్లు పొడిచి బోర్ వెల్స్ కు అనుసంధానం**

జల్ జీవన్ మిషన్ పనుల్లో శాశ్వత నీటి వనరుల మీద దృష్టి సారించడం అనేది కీలకం. నేను ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ తో సమావేశం అయినప్పుడు కూడా గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకంలో సమీపంలోని రిజర్వాయర్లు, ఇతర అతి పెద్ద నీటి వనరుల నుంచి నీటిని గ్రామాలకు ఇవ్వాల్సిందిపోయి భూగర్భ జలాలను బోర్ల ద్వారా అందించే ఏర్పాట్లు చేసిందని చెప్పారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు జల్ జీవన్ మిషన్ పథకం అధిక ప్రాధాన్యం ఇస్తే, గత రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రిజర్వాయర్లు, నీటి వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోకుండా కేవలం బోర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు రూపొందించింది. రాష్ట్రంలో 38 మేజర్ రిజర్వాయర్ల ద్వారా 95.44 లక్షల తాగునీటి కుళాయిలకు అనుసంధానం చేయాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వ పాలకులు మాత్రం కేంద్ర జల్ జీవన్ మిషన్ నిబంధనలకు వ్యతిరేకంగా రూ.4 వేల కోట్లు ఖర్చు చేసి బోర్ల ద్వారా నీటిని అందించేందుకు ఇష్టానుసారం పనులు చేశారు. నీటిని ఎక్కడ నుంచి.. ఎలా తీసుకురావాలి..? ఏ పద్ధతిలో నీటిని అందించాలనే కనీస అవగాహన లేకుండా, ముందుగా గ్రామాల్లో పైపులైన్లు వేసేశారు. దగ్గర్లోనే బోరు పాయింటుకు దీని ద్వారా కనెక్షన్ ఇచ్చేందుకు ప్రయత్నించారు. బోరు పాయింట్ల ద్వారా గ్రామాలకు తాగు నీటి నిరంతర సరఫరా అనేది సాధ్యం కాదు. బోర్ల ద్వారా తాగేందుకు అనువైన తాగు నీరు అందుతుందన్న గ్యారెంటీ లేదు. దీంతో గత ప్రభుత్వం ఈ పథకంలో ఖర్చు చేసిన రూ.4 వేల కోట్లు, దుర్వినియోగం అయిపోయాయని భావించాలి.

**కేంద్ర ప్రభుత్వానికి రూ.70 వేల కోట్ల ప్రతిపాదన**

కొత్త ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి సూచనల ప్రకారం జల్ జీవన్ మిషన్ పథకంలో రిజర్వాయర్లు, నీటి వనరుల నుంచి నీటిని ఎంత సమర్ధంగా గ్రామాలకు అందించాలనే విషయంలో కసరత్తు చేశాం. ఇటీవల కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్ ని కలిసినప్పుడు కూడా రాష్ట్ర తాగు నీటి అవసరాలకు మేరకు, జల్ జీవన్ మిషన్ పథకం లక్ష్యాల మేరకు కనీసం రూ.70 వేల కోట్లు అవసరం అవుతాయని, రాష్ట్రానికి కేటాయించిన నిధులను పెంచాలని కోరాను. దీనికి కేంద్ర మంత్రివర్యులు మీకు రూ.70 వేల కోట్ల అవసరాలకు సంబంధించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) సమర్పించాలని కోరారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శతి గళ్ళా మాధవి బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏటి అగ్రహారంకు చెందిన ప్రజలు ఎమ్మెల్యేను కలిసి "రోడ్డు విస్తరణ పేరుతో గత వైకాపా ప్రభుత్వ నాయకులు, మునిసిపల్ అధికారులు" అవినీతికి పాల్పడి ప్రజల నుండి పెద్దఎత్తున డబ్బులు వసూలు చేశారని, దీనికి సాక్ష్యం "మెయిన్ రోడ్డు అష్ట వంకరలు" తిరగటమేనని, రాజకీయ కక్ష సాధింపులో భాగంగా తమ ఇళ్ళకి అవసరం లేకపోయినా మార్కింగ్ వేశారని, అసలు ఈ రోడ్డుకు ఒక వైపు ప్రభుత్వ స్థలం ఉన్నా కూడా డబ్బుల కోసం దానిని వదిలేసి, విస్తరణ పేరుతో ఇళ్ళని కూల్చారని ఫిర్యాదు చేశారు. దీని పై గత వైకాపా ప్రభుత్వ నాయకులు, మునిసిపల్ అధికారుల అవినీతి మీద సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. అనంతరం పార్టీ నేతలతో పార్టీ సభ్యత్వ నమోదు, అదేవిధముగా స్థానిక ప్రజాసమస్యల పై సమావేశం నిర్వహించి, డివిజన్లలో పారిశుధ్యం , త్రాగునీటి సరఫరా విషయాల్లో అవాంతరాలు ఏమైనా ఏర్పడితే వెంటనే స్పందించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొంతమంది పెన్షన్లు అధిక కరెంట్ బిల్లు వస్తున్నాయన్న కారణముతో తొలగించారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రతి డివిజన్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు.